ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


సంపుటి: 3 | సంచిక: 228 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 28 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# దేశంలోనే మెగా సిటీ హైదరాబాద్

## చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది

## ఇప్పటికైనా దేశానికి రెండో రాజధాని అయ్యేనా!?

**హైదరాబాద్, నవంబర్ 27(ప్రభాత ఉదయం): తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ మరచిపోలేని విధంగా రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన ఒకేఒక నిర్ణయంతో హైదరాబాద్ భారతదేశంలోనే అతిపెద్ద మహానగరంగా అవతరించింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలో 27 అర్బన్ లోకల్ బాడీలు (మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు) కలపబడడంతో హైదరాబాద్ ఇప్పుడు 2000 చదరపు కిలోమీటర్లకు పైగా విస్తీర్ణం కలిగిన మెగాసిటీ గా రూపాంతరం చెందింది.**



ఇది కేవలం భౌగోళిక విస్తరణ మాత్రమే కాదుబీ భవిష్యత్ తెలంగాణ రాజధాని రూపురేఖలను నిర్ణయించే దిశానిర్దేశక నిర్ణయం అయింది. ప్రస్తుతం జిహెచ్ఎంసి పరిధి 650 చ.కి.మీ ఉండగా మున్సిపాలిటీలు విలీనం తర్వాత దాదాపు 2000 చ.కి.మీ.కి విస్తరిస్తుంది. 6 పార్లమెంటరీ నియోజకవర్గాలలోని,28 అసెంబ్లీ స్థానాలు అందులోని ఐదు జిల్లాలు, 47 మండలాలు ,311 గ్రామాలు కలిసి అతి పెద్ద నగరంగా మారింది. 27 మున్సిపాలిటీలు విలీనానికి ముందు 1.45 కోట్ల జనాభా ఉండగా విలీనం తర్వాత 1.70 కోట్లకు పైగా జనాభా నివాసం ఉ ంటున్న ఫలితంగా హైదరాబాద్ ఢిల్లీ (1,484 చ.కి.మీ)., ముంబై (603 చ.కి.మీ)., బెంగళూరు (741 చ.కి.మీ. )లను అధిగమించి దేశంలోనే అతిపెద్ద మహా నగరంగా అవతరించింది. ఆర్థిక ప్రాముఖ్యత ఈ విస్తరణతో జిహెచ్ఎంసి లో మండలాల సంఖ్య పెరుగుతుంది. ప్రతి మండలానికి రూ.2 కోట్ల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించే ప్రతిపాదన ఆమోదం పొందింది. కోట్ల రూపాయల నిధులు నేరుగా స్థానిక స్థాయి అభివృద్ధికి అందుబాటులోకి వస్తాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పార్కులు - ఇవన్నీ ఒకే పరిపాలనా వ్యవస్థ కిందకు వచ్చి సమన్వయంతో అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడుతుంది. రాజకీయ, పరిపాలనా ప్రయోజనాలు ఇప్పటివరకు పక్కనే ఉన్న మున్సిపాలిటీలు వేర్వేరు నిబంధనలతో, వేర్వేరు పన్నులతో, వేర్వేరు అనుమతులతో నడుసు న్నాయి. ఇది పెట్టుబడిదారులకు గందరగోళం కలిగించే అంశం. ఇకపై ఒకే రూల్ బుక్, ఒకే పన్ను విధానం, ఒకే పరిపాలనా వ్యవస్థతో హైదరాబాద్ మరింత ముందుకు దూసుకెళ్తుంది. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వం యొక్క "ప్రపంచస్థాయి హైదరాబాద్" లక్ష్యానికి మొదటి బలమైన అడుగుగా చెప్పవచ్చు.

### అదేవిధంగా అనేక సవాళ్లు కూడా లేకపోలేదు

అయితే ఈ భారీ విస్తరణ పలు సవాళ్లను కూడా తెచ్చిపెడుతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ఇప్పటికే ట్రాఫిక్, కాలుష్యం, నీటి కొరతతో సతమతమవుతున్న హైదరాబాద్ ఇంకా భారీ జనాభాను భరించగలదా అంటే ప్రశ్నార్థకమే.

కొత్తగా చేరిన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేని పరిస్థితి ఉంది. వాటిని జిహెచ్ఎంసి స్థాయికి తీసుకొచ్చేందుకు ఎంత కాలం పడుతుంది అనేది ఒక ప్రశ్న. రాజకీయంగా బలమైన స్థానిక నాయకులు తమ అధికారాన్ని కోల్పోతారని ఆందోళన చెందుతున్నారు. ఇది రాజకీయ ఒత్తిడికి దారితీయవచ్చు. ఈ సవాళ్లను అధిగమించేందుకు

..మిగతా 2లో




# నామినేషన్లు షురూ!

## మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు

## మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

హైదరాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి - భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు

# 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

- రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్
- భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష



హైదరాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం): పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# వేగం పెంచిన సిట్

### కేసీఆర్ ఓఎస్డీని రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం



హైదరాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.



## గ్రూప్-2 ర్యాంకర్లకు
# హైకోర్టులో ఊరట

### సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సస్పెండ్

హైదరాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) తెలంగాణలో 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ బెంచ్ తీర్పును టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా.. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2015-16 గ్రూప్-2ను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు సంచలన తీర్పు వెలువరిం చిన సంగతి తెలిసిందే. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది.

# ఇండస్ట్రీయల్ పాలసీపై దుష్ప్రచారం

### పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# నామినేషన్లు షురూ!

**మొదటి పేజీ తరువాయి...**

నామినేషన్స్ స్వీకరిస్తున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది. అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది.



నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది. పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మొత్తం ప్రక్రియ డిసెంబర్ 17తో ముగుస్తుంది. ఓటర్లు తమ హక్కును వాడుకోవాలని ఎస్ఈసీ పిలుపునిచ్చింది.





## రోడ్డే.. కానీ... పార్కింగ్‌కు అడ్డా

**రోడ్డు ఆక్రమించి అదే రోడ్డుపై పరిశ్రమ వాహనాల పార్కింగ్**

**చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్**

పటాన్ చెరు నవంబర్ 27(ప్రభాత ఉదయం): అది ప్రజాధనంతో నిర్మించిన రోడ్డే కాకపోతే ఓ ప్రైవేటు పరిశ్రమ తన సొంత అవసరాలకు వాడుకుంటోంది. అన్నీ తెలిసిన మున్సిపల్ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కించడం విశేషం. ఐడిఎ బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఎన్ రిచ్ ప్రాంతంలో పచ్చని చెట్లను తొలగించి రోడ్డు ను ఆక్రమించి రోడ్డు పై అక్రమ పార్కింగ్ ఏర్పాటు చేసింది ఎంఎస్ ఎన్ పరిశ్రమ. బొల్లారం ఎన్ రిచ్ పారిశ్రామిక వాడ లోని ఎం ఎస్ ఎన్ పరిశ్రమ రోడ్డు పై తమ ఉద్యోగులు, సిబ్బంది, విజిటర్స్ వాహనాల పార్కింగ్ కోసం ఏకంగా ప్రధాన రోడ్డు పై పార్కింగ్ బోర్డు లు పెట్టి మరీ పార్కింగ్ ఏర్పాటు చేసింది. ఇంత తతంగం కళ్ళ ముందు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ఈ రోడ్డు ప్రధాన రహదారి కావటంతో వచ్చి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, సిబ్బంది స్పందించి అక్రమ పార్కింగ్ తొలగించి, రోడ్డు కు ఇరువైపులా చెట్లు నాటించి, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని సర్వత్రా కోరుతున్నారు.



సమన్వయ సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలి

శేరిలింగంపల్లి: నవంబర్ 27, (ప్రభాత ఉదయం) ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ గజరావు భూపాల్ కోరారు. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ అధికారుల సమన్వయ సమావేశం కమిషనరేట్ లో జాయింట్ సీపీ గజరావు భూపాల్, జోనల్ కమిషనర్ హేమంత్ భోర[illegible]డే అధ్యక్షుతన జరిగింది. ఐటీ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ సమస్య పాదచారుల భద్రత నీటిముంపు సమస్యలు రోడ్ల అభివృద్ధి సిగ్నల్ వ్యవస్థల మెరుగుదలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా జంక్షన్ లు అండర్‌పాసులు ఫ్లైఓవర్లు స్కైవాక్‌లు ఫుట్‌పాత్‌లు నిర్మించడం తోపాటు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను వేగవంతం చేయాలని చర్చించుకున్నారు. డ్రైనేజి వ్యవస్థను పరిష్కారించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే పాదచారులు ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్లు నిర్మించడం రక్షిత క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే కెఎన్ఆర్ ప్రాజెక్టుల కారణంగా ఐఐటి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌పై పడే ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని అధికారులు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీలు రంజన్ రతన్ కుమార్, ఏసీపీలు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



## వాటర్ ఆడిట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

ఖైరతాబాద్, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) జలమండలి ఎండీ అశోక్ రెడ్డి గురువారం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ లతో వాటర్ ఆడిట్ పై ట్రాన్స్‌మిషన్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో.. పూణే కు చెందిన కంపెనీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. వాటర్ వర్క్స్ సంస్థలు సరఫరా చేస్తున్న నీటిలో కొంతమేరకు వరకు నాన్ రెవెన్యూ వాటర్ గా లెక్కలోకి రాకుండా పోతుందని, ఇలా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టేందుకు ఆ సంస్థ డీపీఆర్ రూపొందించిందని ఆ సంస్థ ప్రతినిధులు అన్నారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా లెక్కలోకి రాకుండా పోతున్న నీటిని ఆరికట్టడంతో పాటు ఆ నీటిని రెవెన్యూగా మార్చవచ్చని తెలిపారు. అలాగే నీటి ఆడిటింగ్ చేయవచ్చు అని చెప్పారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... జలమండలిలో వాటర్ ఆడిట్ ను ప్రారంభించామని.. రిజర్వాయర్ల నుంచి సరఫరా చేస్తున్న ప్రతి చుక్కనూ లెక్క కట్టేలాగా ఫ్లో మీటర్ ను పెట్టి, చివరి వినియోగదారుని వద్ద కూడా మీటర్ రీడింగ్ సరిపోయేలా లెక్క కడితే ట్రాన్స్ మిషన్ లాస్ తెలుస్తాయని అన్నారు. దాని ద్వారా వృథాగా పోతున్న నీటిని గుర్తించి దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకునే వెసులుబాటు ఉంటుందని ఎండీ వివరించారు. నీటి సరఫరా వ్యవస్థలో జరిగే నష్టాలను తగ్గించడం, పర్యవేక్షించడం, నియంత్రించడం.. అలాగే నీటి నాణ్యత, అన్ని ప్రాంతాలకు సమతుల్యంతో నీటి పంపిణీని సోర్స్ నుంచి చివరి వినియోగదారుని వద్ద రియల్ టైమ్ ఆధారంగా రా-వాటర్ పంపింగ్ స్టేషన్ లు, నీటి శుద్ధి కేంద్రాలు, శుద్ధి చేసిన నీటి సరఫరా వాటర్ పంపింగ్ స్టేషన్ లు , ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ లైన్లు, రిజర్వాయర్ల పర్యవేక్షించడానికి రూపొందించిన ఈ టెక్నాలజీని ఇప్పటికే ఉన్న స్కాడా ఇంటిగ్రేషన్ చేయడానికి సాధ్యాసాధ్యాలను అధ్యనం చేయమని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ట్రాన్స్‌మిషన్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు బ్రిజేష్, కిరణ్ కుమార్, జీఎంలు తదితరులు పాల్గొన్నారు.



అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యమం

## అగ్ని ప్రమాదాల నివారణకు విస్తృతంగా మాక్ డ్రిల్

**జిల్లా ఫైర్ ఆఫీసర్.. మురళీ మనోహర్ రెడ్డి**

**అత్తాపూర్ లో మాక్ డ్రిల్**

బుద్వేల్, నవంబరు 27 (ప్రభాత ఉదయం): బహుళ అంతస్తుల భవనాలలో అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రజలలో అవగాహన కల్పించడానికి విస్తృతంగా మాక్ డ్రిల్ లను నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా ఫైర్ ఆఫీసర్ మురళి మనోహర్ రెడ్డి వెల్లడించారు. గురువారం సాయంత్రం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీరాం హరన్ అపార్ట్ మెంట్ లో అగ్నిమాపక శాఖ పెద్ద ఎత్తున మాక్ డ్రిల్ నిర్వహించింది . ఈ డ్రిల్ లో వంటింట్లో అగ్ని ప్రమాదం నుంచి మొదలుకొని అపార్ట్ మెంట్ లలో అన్ని కోణాలలో జరిగే ప్రమాదాలపై ఫైర్ ఫైటర్లు ప్రాక్టికల్ గా అవగాహన కల్పించారు. మహిళలు స్థానికులు ఈ మాక్ డ్రిల్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాదాల నివారణ జాగ్రత్తలను ప్రాక్టికల్ గా తెలుసుకున్నారు. చిన్నచిన్న అగ్ని ప్రమాదాలను వెంటనే నివారించడానికి ప్రజలలో ముఖ్యంగా మహిళల్లో అవగాహన అత్యవసరమని గుర్తించి మాక్ డ్రిల్ లను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైట్ ఫైటర్లు జె. రాము, ఇతర సిబ్బంది దామోదర్ రెడ్డి, రమేష్,వెంకట్, గోపాల్ తదితరులు ప్రాక్టికల్ గా వివరించిన తీరు చాలా బాగుందని లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ వాసులు స్థానికులు ప్రశంసించారు. వారిని సన్మానించారు.



## శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ ) నవంబర్ 27 (ప్రభాత ఉదయం):బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవం ల లో భాగంగా గురువారం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైన్చర్, కార్యనిర్వాహణాధి మఠం వీరేశం ఆచారి, విజయసారథి రఘ పంతులు, వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు, రమణ పంతులు, ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామ్ చందర్ శ్రీనివాస్ గౌడ్, నిమ్మ సుమతి ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి రాజు ,శివరామకృష్ణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అల్వాల్ 135 వ డివిజన్ లో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గం కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ ) నవంబర్ 27 ( ప్రభాత ఉదయం):-మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం అల్వాల్ 135 డివిజన్ లో 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్వాల్ వెంకటాపురం 135 డివిజన్ లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు చెప్పారు. ఆర్టీసీ కాలనీ లో 18 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు ప్రారంభించామని అన్నారు. శివా నగర్ లో 32 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించగా మొత్తం 50 లక్షల పనులకు శంకుస్థాపన చేసామని ఆయన తెలిపారు. అనంతరం కాలనీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శోభన్, శరణ్ గిరి , సురేష్ , సయ్యద్ మోసిన్ ,కాలనీ వాసులు యూసుఫ్ ,అమర్, సైఫ్ ఉద్దీన్ , దేవేందర్ గౌడ్ ,గిరి బాబు ,నాగరాజు, దయా తదితరులు పాల్గొన్నారు.



ఉప్పర్పల్లి లో బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ తదితరులు

## ఉప్పర్‌పల్లిలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభం

బుద్వేల్, నవంబరు 27 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్ పల్లి లో గురువారం బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంబించారు. రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు . కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ , నాయకులు ఎన్ మల్లారెడ్డి , ఎం. కొమురయ్య , టి అంజన్ కుమార్, పి మల్లేష్ యాదవ్, బొక్క బాల్ రెడ్డి, మేకల వనితా దామోదర్ రెడ్డి, కృష్ణవేణి, జి బాబు రావు,హరికిషన్ , షాబాద్ విజయ్,రాజశేఖర్ రెడ్డి,వెంకటేష్,న.జగన్,మల్లేష్ చారి,సురేందర్,పద్మావతి,విజయ్ యాదవ్,అంబిక,రాకేష్ గౌడ్,యాదయ్య,వేణుగోపాల్,తిరుమలేష్,శివ గతదితరులు పాల్గొన్నారు

## దేశంలోనే మెగా సిటీ హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వం ఇప్పటి నుంచే మాస్టర్ ప్లాన్, ఫైనాన్షియల్ రోడ్‌మ్యాప్, ప్రజా ప్రయోజన విధానాలను సిద్ధం చేయాలిహైదరాబాద్ ఇప్పుడు కేవలం తెలంగాణ రాజధాని మాత్రమే కాదు.దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మెట్రోపాలిటన్ రీజియన్‌గా మారబోతోంది. ఇది 2014లో రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు వచ్చిన అతి ముఖ్యమైన రాజకీయ-ఆర్థిక విజయం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ నిర్ణయం దేశ చరిత్రలోనే అరుదైనది గా నిలుస్తుంది. ఇక మీదట హైదరాబాద్ అంటే "భారతదేశంలోనే అతిపెద్ద నగరం" అనే గుర్తింపు. ఈ గుర్తింపును గర్వంగా మూటగట్టుకుని, దానికి తగిన బాధ్యతను కూడా స్వీకరించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికే దేశానికి రెండో రాజధాని అవసరం పై తర్జనభర్జనలు జరుగుతున్న నేపథ్యంలో అప్పట్లో అంబేద్కర్ సూచించిన విధంగా భౌగోళిక స్థితి, స్వరూపం, హైదరాబాద్ భవిష్యత్తులో భారతదేశానికి రెండో రాజధాని అయ్యే అవకాశం కూడా ఉందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పాలి. చూడాలి అలాంటి ఒక చారిత్రాత్మక నేపథ్యం ఆసన్నం అయ్యేవరకూ.

# డీసీసీ అధ్యక్షులుగా తోటకూర వజ్రేష్ యాదవ్ నియామకం

### జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తాం

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు గా నూతనంగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ ని వారి నివాసంలో పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని పార్టీ కార్యకలాపాలు ప్రజలకు మరింత చేరువవుతాయని విశ్వసిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలని అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా పార్టీ ప్రతిష్ఠమైన ప్రజా వ్యూహాలతో ముందకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కెపిహెచ్బి డివిజన్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మహేష్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, బోయిన్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, ఫతేనగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ వేణి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, ఐఎన్ టియూసి నాయకులు నరసింహ యాదవ్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకన్న, తూము కొండల్, జిబిన్, పవన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## దీక్ష దివాస్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) బిఆర్ఎస్ వి ఆధ్వర్యంలో ఈనెల 29న చేపట్టనున్న దీక్ష దివాస్ పోస్టర్ ను గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో పోస్టర్ ను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఈ దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో చైతన్య యాదవ్ ,మహేష్ హుడ్జి ,యశ్వంత్ కుమార్ , జాన్ మోన్స్ అనిల్ యాదవ్ , జిల్లా అక్షయ్ , అఖిల్ యాదవ్ , సూర్య , దుర్గ , డిలేశ్వర్ ,బాబీ తదితరులు పాల్గొన్నారు



## నాణ్యమైన దంత వైద్య సేవలను అందించాలి: డిసిసి

### తొటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( బోడుప్పల్ మున్సిపాలిటీ ) నవంబర్ 27 ( ప్రభాత ఉదయం):- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, బాబాయి హెూటల్ సమీపంలో ఏర్పాటు చేసిన సేడా డెంటల్ కేర్ కొత్త దంత చికిత్స కేంద్రాన్ని గురువారం ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రారంభించారు. పేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలను అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో నాణ్యమైన దంత చికిత్స అందుబాటులో ఉండటం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి ఆధునిక సదుపాయాలతో కూడిన చికిత్సలయం బోడుప్పల్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. యువ వైద్యులు సమాజ సేవలో ముందుకు రావడం గర్వంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి , మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు రాములు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కళ నెరవేరింది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (దమ్మాయిగూడ మున్సిపాలిటీ) నవంబర్ 27 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కళ నెరవేరిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి చీరాలలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పేదలకు సొంతింటి కళ నెరవేరిందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ పూజా కార్యక్రమం ఘనంగా గృహ పూజలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ స్థానిక మాజీ ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వజ్రేష్ యాదవ్ లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ 5 లక్షల ఆర్థిక సహాయంతో తమకు సొంతిల్లు కలగజేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ వజ్రేష్ యాదవ్ జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు

## డ్రగ్స్, గంజాయి అమ్మినా, విక్రయించిన కఠిన చర్యలు తప్పవు

కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి ఎక్సైజ్ ప్రొహిబిషన్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్ పెక్టర్ గా వై. నాగేందర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం నూతనంగా ఏర్పడిన కూకట్ పల్లి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన వై. నాగేందర్ గౌడ్ గతంలో నారాయణపేట ఎక్సైజ్ స్టేషన్లో విధులు నిర్వహించి కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నాగేందర్ గౌడ్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో డ్రగ్స్, గంజాయి వంటింటి ఎవరైనా అమ్మిన, విక్రయించిన వారిపై ఉక్కు పాదం మోపుతాం అని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్తుకు బానిస కాకుండా ఇంట్లో యువకులు ఉంటే వారిపై ఒక కన్నేసి ఉండాలన్నారు. ప్రజలందరిని కలుపుకొని డ్రగ్స్ గంజాయి పూర్తిగా నిషేధించేలాగా చూస్తామని అన్నారు.




విజ్ఞాన యాత్రలో రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విద్యార్థులు

## కోయంబత్తూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వ్యవసాయం మ్యూజియం సందర్శించిన విద్యార్థులు

రాజేంద్రనగర్,నవంబర్27(ప్రభాత ఉదయం)ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఈనెల 22వ తేదీ నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు పది రోజులపాటు దక్షిణ భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు , పరిశోధన విభాగాలను సందర్శించడం జరిగింది.కోయంబత్తూర్ లోని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని కళాశాల , కీటక శాస్త్ర మ్యూజ్యిం సందర్శించి అక్కడ జరుగుతున్న సాంకేతిక పరిజ్ఞాన అంశాల గురించి తెలుసుకోవడం జరిగింది.దాంతోపాటు కేంద్రీయ చెరుకు పరిశోధన సంస్థను సందర్శించి చెరుకు పంటపై జరుగుతున్న పరిశోధనలు,నూతన రకాల గురించి తెలుసుకోవడం జరిగింది.మరియు క్షేత్ర ప్రదర్శన చేసి చెరకు బ్రీడింగ్ పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ఊటీ లోని కేంద్రీయ బంగాళదుంప పరిశోధనా విభాగాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న వివిధ రకాల పరిశోధనలు,నూతన రకాలు పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి శాస్త్రవేత్తలు వివరించడం జరిగింది.అలాగే ఊటీలోని బొటానికల్ గార్డెన్,చాక్లెట్ ఫ్యాక్టరీ ని కూడా సందర్శించడం జరిగింది.దీంతోపాటు మైసూర్ లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మైసూర్ ప్యాలెస్ ని సందర్శించి దాని యొక్క చారిత్రక నేపథ్యం గురించి తెలుసుకోవడం జరిగింది.అలాగే బెంగళూరులోని భారతీయ ఉద్యాన పరిశోధనా సంస్థను సందర్శించడం జరిగింది.అక్కడ వివిధ రకాలైన పండ్లు,కూరగాయలు, పూల పంటలకు సంబంధించిన నూతన రకాల క్షేత్ర ప్రదర్శనలను తిలకించడం జరిగింది.విజ్ఞాన యాత్రలో భాగంగా కర్ణాటకలోని కర్ణాటక రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం గాంధీ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఈ విజ్ఞాన యాత్రలొ 127 మంది మూడవ సంవత్సరం విద్యార్థులతో పాటు బోధన సిబ్బంది డా.చైతన్య,డా.ప్రభాకర్ రెడ్డి, డా.రజి,డా.అర్చన పాల్గొన్నారు.

## విద్యుత్ స్కాడ సర్కిల్ డి ఈగా ఎం రాంసింగ్



బంజారాహిల్స్, నవంబర్ 27(ప్రభాత ఉదయం) విద్యుత్ స్కాడ సర్కిల్ లో లైన్స్ విభాగం డివిజనల్ ఇంజనీరుగా ఎం రాం సింగ్ నియమితులయ్యారు. గురువారం రాంసింగ్ బంజారాహిల్స్ సర్కిల్ కార్యాలయంలో గల పదవి బాధ్యతలు స్వీకరించారు. రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ కంస్ట్రక్షన్ విభాగంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పని చేస్తున్న రాంసింగ్ డివిజనల్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు.



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలసిన వడ్డెర సంఘం నాయకులు

## వడ్డెర్ల అభ్యున్నతికి కృషి చేస్తా

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, నవంబరు 27 (ప్రభాత ఉదయం) : విద్యా ,ఉద్యోగ, రాజకీయపరంగా వెనుకబడిన వడ్డెర హక్కుల కోసం నా వంతు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గురువారం వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడు తూ, అన్ని రంగాల్లో వడ్డెరలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం వడ్డెర్లకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ, సంఘం జాతీయ అధ్యక్షులు పిల్ల శ్రీధర్, రాష్ట్ర అధ్యక్షులు వల్లపు గణేష్ యువజన సంఘం జాతీయ అధ్యక్షులుగా వేముల భరత్, బత్తుల లక్ష్మీకాంతయ్య, దండుగుల మైసయ్య, జెరుపటి రాజు, ముద్దంగుల ఆంజనేయులు, హీరో మంజునాథ్, జెరిపటి మధు, దండుగుల శేఖర్, వల్లెపు గిరీష్, గుంజ ఆంజనేయులు, గోగుల రమేష్, లక్ష్మీనారాయణ, మల్లె కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో డిగ్రీ కోర్సులకి తుది కౌన్సిలింగ్

### రైతు కోటాలో ఖాళీగా ఉన్న సుమారు 22 సీట్లు

### రైతు కూలీల కోటాలో ఖాళీగా ఉన్న సుమారు 40 సీట్లకి 28వ తేదీన కౌన్సిలింగ్

రాజేంద్రనగర్, నవంబరు 27 (ప్రభాత ఉదయం):2025-26 విద్యా సంవత్సరానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీవీ నరసింహారావు వెటర్నరీ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ రెగ్యులర్ డిగ్రీ, స్పెషల్ కోటా యూజీ కోర్సులలో ప్రవేశాలకు చివరి దశ కౌన్సిలింగ్ ఈనెల 28 వ తేదీ (శుక్రవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించ నున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది. రైతు కోటా లో సుమారు 22 సీట్లు, రైతు కూలీ ల కోటా లో సుమారు 40 సీట్లు ఖాళీ గా ఉన్నాయని వాటిని ఈ కౌన్సిలింగ్ ద్వారానే భర్తీ చేయనున్నట్లు విశ్వ విద్యాలయం పేర్కొంది. తల్లితండ్రులు, విద్యార్థులు కేటగిరీల వారీ గా సీట్ల వివరాలు ని వెబ్ సైట్ లో చూసి కౌన్సిలింగ్ కి హాజరు కావాల్సింది గా విశ్వ విద్యాలయం సూచించింది. అదేవిధంగా నవంబర్ 29 వ తేదీ (శనివారం) మధ్యాహ్నం రెండు గంటలకు ఎన్ ఆర్ ఐ/ ఎన్ ఆర్ ఐ ప్రాయోజిత కోటా బీ ఎస్ సీ (ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్ (ఫుడ్ టెక్నాలజీ), బీ టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్), బీ ఎస్సీ (ఆనర్స్), కమ్యూనిటీ సైన్స్ కోర్సుల్లో సీట్ల భర్తీకి వాక్-ఇన్-కౌన్సిలింగ్ జరగనుందని విశ్వవిద్యాలయం ఒక ప్రకటన లో తెలిపింది.ఈ రెండు కౌన్సిలింగ్ లు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నే జరగనున్నాయి. ఆసక్తిగల అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలు, వెబ్ సైట్ లో పేర్కొన్న రుసుముతో కౌన్సిలింగ్ కు హాజరుకావాలనీ, పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ షషష.జూయ్ఘబ.వఎబ.అఅ లో చూడవచ్చని విశ్వ విద్యాలయం ఆ ప్రకటన లో తెలిపింది.

## పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారిద్దాం

### కమీషనర్ బి.కిషన్ పిలుపు



పటాన్ చెరు నవంబర్ 27(ప్రభాత ఉదయం): పరిసరాల పరిశుభ్రతతో దోమలను తరిమి కొట్ట వచ్చని బొల్లారం మున్సిపల్ కమీషనర్ కిషన్ సూచించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 19వ వార్డ్ పోచమ్మ బస్తీలో కమీషనర్ బి.కిషన్ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో ఆయన పొగ యంత్రం ద్వారా (ఫాగింగ్) చేయించారు. దోమలు వృద్ధి చెందకుండా అన్ని కాలనీలవాసులు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కమీషనర్ సూచించారు. పరిశుభ్ర ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.




## సుచి శుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలి

### కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, నవంబర్ 27 (ప్రభాత ఉదయం) సూచి శుభ్రత కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజల మన్ననలు పొందాలని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ లో నూతనంగా ప్రారంభమైన గుడివాడ అలంకార్ రెస్టారెంట్ యజమాని మిన్ను ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మిన్ను కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ ని నిర్వాహకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608